# ఇండియన్ పాలిటీ

## పంచాయతీరాజ్ వ్యవస్థ

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1959 అక్టోబరు 11న నాటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మహబూబ్‌నగర్ జిల్లా షాద్ నగర్‌లో మొదటి పంచాయతీ సమితిని లాంఛనంగా ప్రారంభించారు. అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి. మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టిన రాష్ట్రాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండోది. ఆ తర్వాత అశోక్ మెహతా సిఫారసులను అనుసరించి 1986 లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి రామారావు పంచాయతీ వ్యవస్థను రద్దుచేసి, మండల పరిషత్ విధానాన్ని ప్రవేశపెట్టారు. మండల పరిషత్ వ్యవస్థ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1987 నుంచి అమల్లోకి వచ్చింది. తర్వాత కొన్ని కమిటీలు చేసిన సిఫారసులు, 73 వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 ఆధారంగా 1994 లో నూతన పంచాయతీ రాజ్ చట్టాన్ని రూపొందించారు. ఈ చట్టం 1994 మే 30 నుంచి అమల్లోకి వచ్చింది.**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా 1986 లో సర్పంచ్‌ను ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకునే విధానాన్ని ప్రవేశపెట్టారు. 1995 మే 30 తర్వాత ఇద్దరు పిల్లలకు మించి ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి లేదా పదవిలో కొనసాగడానికి అనర్హులు. మహిళలకు 1/3 వ వంతు రిజర్వేషన్లు కల్పించడానికి, రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదనే సూత్రానికి వ్యతిరేకం కాదని సుప్రీం కోర్టు అబ్దుల్ అజీజ్ అసాద్ Vs ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కేసులో పేర్కొంది. ప్రస్తుత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టాన్ని బి.పి.ఆర్. విఠల్ కమిటీ సూచనల ప్రకారం ఏర్పాటు చేశారు.

### గ్రామసభ

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పారదర్శకతను, బాధ్యతాయుతమైన పరిపాలనను ఇనుమడింపజేసేదే గ్రామసభ. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టాన్ని అనుసరించి గ్రామసభకు సర్పంచ్, సర్పంచ్ లేనపుడు ఉపసర్పంచ్ అధ్యక్షత వహిస్తారు. గ్రామ పంచాయతీ సరిహద్దు లోపల సభ్యులకు అనుగుణంగా సూర్యోదయం తర్వాత సూర్యాస్తమయంలోపు గ్రామసభ సమావేశాన్ని ఎప్పుడైనా నిర్వహించవచ్చు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామసభను సంవత్సరానికి నాలుగుసార్లు (జనవరి 2, ఏప్రిల్ 14, జులై 1, అక్టోబరు 3) తప్పనిసరిగా నిర్వహించాలి. అయితే అవసరాన్ని బట్టి గ్రామసభను ఎన్నిసార్లయినా సమావేశపరచవచ్చు. గ్రామ సభలో కనీసం 50 మంది లేదా కనీసం 10% మంది సభ్యులు (ఏది ఎక్కువైతే అది) సభను ఏర్పాటు చేయమని లిఖితపూర్వకంగా కోరినట్లయితే సర్పంచ్ తప్పనిసరిగా సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం గ్రామసభ నిర్వహణకు కోరం నిర్ణయించలేదు.

### రాజీవ్‌గాంధీ స్వశక్తీకరణ అభియాన్

పన్నెండో పంచవర్ష ప్రణాళికలో భాగంగా 2013 మార్చి 7 న కేంద్ర ప్రభుత్వం రాజీవ్‌గాంధీ స్వశక్తీకరణ అభియాన్ (RGPSA) పథకాన్ని ప్రారంభించింది. గ్రామసభను మరింత సమర్థంగా నిర్వహించడం, పారదర్శకత, జవాబుదారీతనం పెంచడం, సమర్థ సేవల నిర్వహణ (Transparency, accountability and efficient delivery services) ఈ పథకం ముఖ్యోద్దేశం. ఇందులో సమాచార సేకరణ వ్యవస్థ ఏర్పాటు, సాంకేతిక సామర్థ్యం పెంపు, బాధ్యతతో వ్యవహరించడం మొదలైన అంశాలకు ప్రాధాన్యం ఇస్తారు.

★ గమనిక: రాజీవ్‌గాంధీ స్వశక్తీకరణ అభియాన్ (RGPSA) పథకానికి అనుగుణంగా పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయటానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2013 నవంబరు 7 న ఉత్తర్వులు జారీ చేసింది. వీటిని అనుసరించి సంవత్సరంలో నాలుగుసార్లు గ్రామసభను నిర్వహించాలి.

### ఈ-పంచాయత్

2004 లో కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశంలో సమాచార సాంకేతికతను స్థానిక ప్రభుత్వాల ద్వారా గ్రామీణాభివృద్ధికి ఉపయోగించాలని తీర్మానించింది. పంచాయతీరాజ్‌లో సాంకేతికతతో కూడిన పాలననే ఈ-పంచాయత్ అంటారు. నేషనల్ ఈ-పంచాయత్ 2006 లో పంచాయతీరాజ్ వ్యవస్థలో ఒక భాగంగా ఏర్పడింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సమాచార, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నారు. 2013 లో ప్రవేశపెట్టిన రాజీవ్‌గాంధీ స్వశక్తీకరణ అభియాన్ కూడా సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలని పేర్కొంది.

### నమూనా ప్రశ్నలు

**1.** భారత రాజ్యాంగంలోని 11 వ షెడ్యూల్‌లో ..... విధ్యుక్త అంశాలు ఉన్నాయి.





www.eenadupratibha.net

1) 29 2) 18 3) 26 4) 28

**2.** భారతదేశంలో మొదటి మున్సిపల్ కార్పొరేషన్‌ను ఎక్కడ స్థాపించారు?

1) కలకత్తా 2) ఢిల్లీ 3) మద్రాసు 4) జైపూర్

**3.** భారత రాజ్యాంగంలోని 12 వ షెడ్యూల్‌లో ఉన్న అంశాలు?

1) 20 2) 19 3) 16 4) 18

**4.** 1992 లో 73 వ సవరణ ద్వారా రాజ్యాంగంలో చేర్చిన కొత్త భాగం?

1) 9 2) 10 3) 11 4) 12

**5.** రాజ్యాంగం ప్రకారం మెట్రోపాలిటన్ ప్రదేశంలో ఎంత జనాభా ఉండాలి?

1) 10 లక్షల పైన 2) 20 లక్షల పైన 3) 30 లక్షల పైన 4) 5 లక్షల పైన

**6.** రాష్ట్రంలో పల్లె ప్రాంతాన్ని నగర ప్రాంతంగా మార్చేది...

1) నగర పంచాయత్ 2) మున్సిపల్ కౌన్సిల్ 3) కాఫ్ పంచాయత్ 4) నగర కౌన్సిల్

**7.** మున్సిపాలిటీల్లో ఎన్నికలు నిర్వహించేది?

1) రాష్ట్ర ప్రభుత్వం 2) మున్సిపల్ కార్పొరేషన్

3) రాష్ట్ర ఎన్నికల సంఘం 4) మున్సిపల్ కౌన్సిల్

**8.** మున్సిపాలిటీలో ప్రతి వార్డు జనాభా .... ఉండాలి.

1) లక్ష లేదా ఆ పైన 2) 3 లక్షలు ఆపైన 3) 4 లక్షలు ఆ పైన 4) 5 లక్షలు ఆ పైన

**9.** గ్రామ పంచాయతీలోని పల్లెల్లో ఎలక్టోరల్ రోల్స్‌లో ఉండేవారిని ఏమంటారు?

1) గురుకుల్ 2) గ్రామ ఉద్యోగం 3) గ్రామ సభ 4) గ్రామ కౌన్సిల్

**10.** భారతదేశ స్థానిక స్వపరిపాలనా పితామహుడిగా పేరుగాంచింది ఎవరు?

1) లార్డ్ రిప్పన్ 2) లార్డ్ లిట్టన్ 3) లార్డ్ మేయో 4) లార్డ్ కర్జన్

**11.** 74 వ రాజ్యాంగ సవరణ ద్వారా పొందుపరిచిన షెడ్యూల్ ఏది?

1) షెడ్యూల్ X 2) షెడ్యూల్ XI 3) షెడ్యూల్ XII 4) షెడ్యూల్ IX

**12.** పంచాయతీ వ్యవస్థాపనకు సంబంధించిన అధికరణ ఏది?

1) ఆర్టికల్ 243 A 2) ఆర్టికల్ 243 B 3) ఆర్టికల్ 243 C 4) ఆర్టికల్ 243 D

**13.** రాజ్యాంగంలోని అధికరణ 243 D పంచాయతీలకు కల్పించేది...

1) జనాభా 2) గ్రామ కమిటీ 3) గ్రామసభ 4) సీట్ల రిజర్వేషన్

**14.** పంచాయతీ మెంబర్లను అనర్హులుగా ప్రకటించే అధికరణం ఏది?

1) ఆర్టికల్ 243 E 2) ఆర్టికల్ 243 F 3) ఆర్టికల్ 243 C 4) ఆర్టికల్ 243 D

**15.** రాజ్యాంగంలోని 73 వ సవరణ రాజ్యాంగంలో పొందుపరిచిన విభాగం

1) IX వ భాగం 2) X వ భాగం 3) XI వ భాగం 4) XII వ భాగం

**16.** పంచాయతీలు అమలు పరచాల్సిన అధికారాలు ఏ షెడ్యూల్‌లో ఉన్నాయి?

1) XII 2) XI 3) IX 4) X

**17.** పంచాయతీలకు పన్నులు విధించే అధికారాన్ని కల్పించే అధికరణం ఏది?

1) ఆర్టికల్ 243 E 2) ఆర్టికల్ 243 F 3) ఆర్టికల్ 243 G 4) ఆర్టికల్ 243 H

**18.** రాజ్యాంగంలో విభాగం IXA ని పొందుపరిచిన రాజ్యాంగ సవరణ ఏది?

1) 83 వ సవరణ 2) 63 వ సవరణ 3) 74 వ సవరణ 4) 84 వ సవరణ

www.eenadupratibha.net

**19.** మున్సిపాలిటీలో వార్డు కమిటీ ఏర్పాటును సూచించే అధికరణ ఏది?

1) ఆర్టికల్ 243 Q 2) ఆర్టికల్ 243 R 3) ఆర్టికల్ 243 S 4) ఆర్టికల్ 243 V

**20.** కిందివాటిలో ఏ నిబంధన దేశ రాజధాని ఢిల్లీకి వర్తించదు?

1) ఆర్టికల్ 243 ZD 2) ఆర్టికల్ 243 - ZC 3) ఆర్టికల్ 243 ZB 4) ఆర్టికల్ 243 - ZA

**21.** 74 వ రాజ్యాంగ సవరణ ఏ సంవత్సరంలో చేశారు?

1) 1991 2) 1992 3) 1993 4) 1994

**22.** స్థానిక స్వపరిపాలనా సంస్థల స్థాపన VII షెడ్యూల్‌లోని ఏ జాబితా కిందికి వస్తుంది?

1) జాబితా I 2) జాబితా II 3) జాబితా III 4) జాబితా IV

**23.** మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రథమంగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?

1) రాజస్థాన్ 2) ఒడిశా 3) బిహార్ 4) కేరళ

**24.** కిందివాటిలో గ్రామ పంచాయతీ ఏర్పాటును తెలిపే అధికరణం ఏది?

1) ఆర్టికల్ 39 A 2) ఆర్టికల్ 40 3) ఆర్టికల్ 41 4) ఆర్టికల్ 42

**25.** గ్రామ పంచాయతీ ఏర్పాటు ఒక ఆదేశ సూత్రం. దీనికి సంబంధించి కిందివాటిలో ముఖ్యమైన రాజ్యాంగ సవరణ ఏది?

1) 73, 74 రాజ్యాంగ సవరణలు 2) 62, 64 రాజ్యాంగ సవరణలు

3) 60, 61 రాజ్యాంగ సవరణలు 4) పైవన్నీ

**26.** పంచాయతీ రాజ్ వ్యవస్థ గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణంలో పొందుపరిచారు?

1) 123 వ అధికరణ 2) 300 A అధికరణ 3) 243 వ అధికరణ 4) పైవేవీ కావు

**27.** 73 వ రాజ్యాంగ సవరణ ఎన్ని అంచెల పంచాయతీ విధాన ఏర్పాటుకు వీలు కల్పిస్తుంది?

1) 3 2) 4 3) 2 4) 1

**28.** కంటోన్మెంట్ బోర్డు కార్యనిర్వహణాధికారిని ఎవరు నియమిస్తారు?

1) బోర్డు ప్రెసిడెంట్ 2) రక్షణశాఖ కార్యదర్శి

3) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి 4) భారత రాష్ట్రపతి

**29.** జిల్లా ప్రణాళికా కమిటీలు మెట్రోపాలిటన్ ప్రణాళికా కమిటీల నియామకానికి సంబంధించిన అధికారం వరుసగా కింది ఏ రాజ్యాంగ ప్రకరణల్లో ఉంది?

1) 243 ZA ప్రకరణం, 243 ZC ప్రకరణం 2) 243 ZD ప్రకరణం, 243 ZE ప్రకరణం

3) 243 ZA ప్రకరణం, 243 K ప్రకరణం 4) 243 ZG ప్రకరణం, 243 ZC ప్రకరణం

**30.** 1996 పెసా (PESA) చట్టం ఏర్పాటును సిఫారసు చేసిన కమిషన్ ఛైర్మన్ ఎవరు?

1) బి.డి. శర్మ 2) దిలీప్‌సింగ్ బూరియా

3) హర్షమాండర్ 4) అరవింద్ నేతమ్

**31.** పంచాయతీ ఖాతాల నిర్వహణ తనిఖీలకు సంబంధించిన నిబంధనలను రూపొందించేది ఏది?

1) రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ 2) రాష్ట్ర శాసనసభ

3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ 4) జిల్లా కలెక్టర్

**32.** ఆంధ్రప్రదేశ్ / తెలంగాణలో ఏ స్థానిక సంస్థకు పార్టీరహితంగా ఎన్నికలు నిర్వహిస్తారు?

1) గ్రామ పంచాయతీ 2) మండల ప్రజాపరిషత్

3) జిల్లా ప్రజాపరిషత్ 4) గ్రామసభ

**33.** చట్ట ప్రకారం క్రమం తప్పకుండా గ్రామ పంచాయతీల ఆడిట్ నిర్వహించేది ఎవరు?

1) భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్

2) స్టేట్ ఆడిట్ సంచాలకులు

3) ట్రెజరీలు, లెక్కలశాఖ సంచాలకులు

4) అకౌంటెంట్ జనరల్

**34.** కిందివాటిలో పంచాయతీరాజ్ సంస్థ కానిదేది?

1) గ్రామసభ  2) గ్రామ పంచాయతీ

3) జిల్లాపరిషత్  4) గ్రామ సహకారసంస్థ

**35.** గ్రామ పంచాయతీలు విధించే, వసూలు చేసే పన్ను ఏది?

1) ఆదాయ పన్ను  2) అమ్మకపు పన్ను  3) వృత్తి పన్ను  4) ఇంటి పన్ను

**36.** కిందివాటిలో గ్రామ పంచాయతీల ప్రధాన విధుల్లో లేనిది ఏది?

1) తాగునీటి సరఫరా  2) పారిశుద్ధ్య నిర్వహణ

3) తక్కువ వడ్డీకి రుణాలు  4) వీధి దీపాల నిర్వహణ

**37.** గ్రామసభ నిర్వహించాలంటే కోరం ఎంత ఉండాలి?

1) 50 మంది  2) 100 మంది  3) 10% మంది  4) కోరం నిర్దేశించలేదు

**38.** గ్రామంలో వీధికుక్కలను నివారించే బాధ్యత ఎవరిది?

1) వైద్య ఆరోగ్యశాఖ  2) మండల జిల్లా పరిషత్

3) గ్రామ పంచాయతీ  4) పశుసంవర్ధక శాఖ

**39.** పంచాయతీరాజ్ ప్రధాన లక్ష్యం ఏమిటి?

1) ఉపాధి కల్పన

2) వ్యవసాయ ఉత్పత్తుల పెంపుదల

3) ప్రజల్లో రాజకీయ చైతన్యం కలిగించడం

4) ప్రజలను అభివృద్ధి పాలనలో భాగస్వాములను చేయడం

**40.** పంచాయతీరాజ్ సంస్థల ఉనికి లేని రాష్ట్రం ఏది?

1) అసోం  2) త్రిపుర  3) కేరళ  4) నాగాలాండ్

**జవాబులు**

1-1; 2-3; 3-4; 4-1; 5-1; 6-1; 7-3; 8-2; 9-3; 10-1; 11-3; 12-2; 13-4; 14-2; 15-1; 16-2; 17-4; 18-3; 19-3; 20-1; 21-2; 22-2; 23-1; 24-2; 25-1; 26-3; 27-1; 28-4; 29-2; 30-2; 31-2; 32-1; 33-2; 34-4; 35-4; 36-3; 37-4; 38-3; 39-4; 40-4

**రచయిత - షేక్ పీర్ సాహెబ్**